క్లుప్తంగా

వైద్యశిబిరాలు ఏర్పాటు చేయాలని వినతి



మండల వైద్యాధికారికి వినతిపత్రం అందజేస్తున్న డీవైఎఫ్‌ఐ నాయకులు

మునుగోడు : మండలంలో సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్నందున గ్రామాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని శుక్రవారం డీవైఎఫ్‌ఐ నాయకులు మండల వైద్యాధికారి నర్మదకు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడారు. గ్రామాలలో పనిచేసే ఏఎన్‌ఎంలు స్థానికంగా ఉండకపోవడంతో జ్వర పీడితులు ఆర్‌ఎంపీ వైద్యులను ఆశ్రయించి వేల రూపాయలు ఖర్చుచేసుకుంటున్నారని అన్నారు. జ్వర బాధితులు ఉన్న గ్రామాలలో ప్రత్యేక వైద్యశిబిరాలుఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో డీవైఎఫ్‌ఐ జిల్లా కమిటీ సభ్యుడు కట్ట లింగస్వామి, సీఐటీయూ మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు, నాయకులు కట్ట వెంకన్న, వంశీ, శివ పాల్గొన్నారు.

విద్యార్థులకు బెల్టులు పంపిణీ



బెల్టులు పంపిణీ చేస్తున్న హెచ్‌ఎం బుచ్చయ్య

మర్రిగూడ : మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శుక్రవారం పాఠశాల హెచ్‌ఎం డి.బుచ్చయ్య బెల్టులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించిన అనేక మంది నేడు ఉన్నత స్థానాల్లో ఉన్నారని అన్నారు. ప్రభుత్వం అందించే సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మాస బాలరాజు, కృష్ణారెడ్డి, శ్రీను, ప్రేమలత, నాగేంద్రమ్మ, వేదవతి, సుమన, నీలిమా, హైమావతి తదితరులు పాల్గొన్నారు.

చెక్కులు అందజేత



చెక్కులు అందజేస్తున్న భీమనపల్లి సైదులు

మునుగోడు : మండలంలోని సింగారం గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు శుక్రవారం గ్రామంలో పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జిల్లా వెంకటేష్, పోగుల ప్రకాష్, ఉప్పునూతల రమేష్, కుంభం చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆహార తయారీలో జాగ్రత్తలు తీసుకోవాలి



కేజీబీవీలో వంట నిర్వాహకులకు సూచనలు చేస్తున్న ఇన్‌చార్జ్ ఎంఈఓ నాగయ్య

శాలిగౌరారం : విద్యార్థుల కోసం సిద్ధం చేసే ఆహార తయారీలో జాగ్రత్తలు తీసుకోవాలని ఇన్‌చార్జ్ ఎంఈఓ నాగయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కేజీబీవీని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యాలయంలోని వసతిగదులు, వంటగదిని, ఆహార పదార్థాలు, నిత్యావసర సరుకులను పరిశీలించారు. వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న సందర్భంగా విద్యాలయంలో పారిశుద్ధ్యం, ఆహార పదార్థాల తయారీలపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. తాగునీరు, ఆహారం కలుషితం కాకుండా అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విద్యార్థినుల భోజనం విషయంలో నాణ్యత పాటించాలని, అజాగ్రత్తగా వ్యవహరించి వంటలు చేసి విద్యార్థులు అనారోగ్యాలకు గురయ్యేలా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. అనంతరం విద్యాలయ పరిసరాలను పరిశీలించి విద్యాలయ ఆవరణలో పేరుకుపోయిన చెత్తచెదారాన్ని, పిచ్చి మొక్కలను సిబ్బందితో తొలగింపజేశారు. ఆయన వెంట ఉపాధ్యాయులు, సిబ్బంది ఉన్నారు.

కంపచెట్ల తొలగింపు

మునుగోడు : మండలంలోని పలివెల గ్రామం నుంచి యాదాద్రి భువనగిరి జిల్లా సర్వేల్ గ్రామం వరకు ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న కంపచెట్లను ఎట్టకేలకు గ్రామస్తులు జేసీబీ సాయంతో శుక్రవారం తొలగించారు. రోడ్డుకు ఇరువైపులా దట్టంగా కంపచెట్లు పెరగడంతో బస్సు అద్దాలు పగిలిపోవడంతో ఆర్టీసీ అధికారులు బస్సును రద్దు చేశారు. ఈ విషయాన్ని గ్రామస్తులు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. అందుకు ఆయన వెంటనే స్పందించి తన నిధుల నుంచి కంపచెట్లు తొలగింపునకు ప్రత్యేక నిధులు మంజూరు చేయడంతో గ్రామస్తులు తొలగింప చేశారు.

సంతలో సౌకర్యాలు కరువు

- సమస్యలకు నెలవుగా నార్కట్‌పల్లి వారాంతపు సంత
- ఏడాదికి లక్షల్లో ఆదాయం
- కానరాని మౌలిక వసతులు
- స్థలం సరిపోకపోవడంతో ఇబ్బంది పడుతున్న క్రయ విక్రయదారులు



కొద్దిపాటి స్థలంలోనే నిర్వహిస్తున్న సంత

నార్కట్‌పల్లి : మండల కేంద్రంలో ప్రతి శుక్రవారం నిర్వహించే పశువుల సంత సమస్యలకు నెలవుగా మారింది. గ్రామపంచాయతీ అధికారులు సంత నిర్వహణకు వేలం వేసి లక్షల్లో ఆదాయం ఆర్జిస్తున్నారే తప్ప వసతుల కల్పన, సరైన స్థలం కేటాయించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. వేలం దక్కించుకున్న నిర్వాహకులు సౌకర్యాలు కల్పించకపోగా, నిర్వహణ పేరిట రైతుల నుంచి అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. వసతులు కల్పించాలని పలుమార్లు అధికారులను కోరినా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని క్రయ, విక్రయదారులు వాపోతున్నారు.

ఆదాయం వస్తున్నా..

వారాంతపు సంతను ప్రతి ఏడాది వేలం ద్వారా నిర్వహిస్తారు. దీంతో ప్రతి ఏడాది గ్రామపంచాయతీకి లక్షల రూపాయల ఆదాయం సమకూరుతుంది. లక్షల్లో ఆదాయం వస్తున్నా అధికారులు మౌలిక వసతులపై దృష్టిపెట్టకపోవడంతో రైతులు, మూగజీవాలు అవస్థలు పడాల్సివస్తుంది.

కనీస వసతులు కరువు..

వారానికి ఒకసారి జరిగే పశువుల సంతకు జిల్లాలోని కట్టంగూర్, నకిరేకల్, మోత్కుర్, తిరుమలగిరి, కేతపల్లి, మునుగోడు, చండూర్, రామన్నపేట, నల్లగొండ మండలాలకు చెందిన రైతులు మేకలను, గొర్రెలను అమ్మకం, కొనుగోలు కోసం సంతకు వస్తుంటారు. కాని సంత నిర్వహణకు అధికారులు శాశ్వతంగా స్థలాన్ని కేటాయించకపోవడంతో ఇబ్బందులు తప్పడంలేదు. అదే విధంగా సంతో నిర్వాహకులు మేకలు, గొర్రెల దాహార్తి తీర్చేందుకు మంచినీటి తొట్లు ఏర్పాటు చేయకపోవడంతో అవి విలవిలాడుతున్నాయి. సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో రైతులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

నాలుగేళ్లుగా పశువుల సంత బంద్..

పశువుల సంతకు శాశ్వతంగా స్థలం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. పశువులు, గొర్రెలు, మేకలు క్రమవిక్రయాలకు ప్రతి శుక్రవారం సంత నిర్వహిస్తారు. పశువుల సంత ఆర్‌అండ్‌బీ వసతిగృహం స్థలంలో, మేకలు, గొర్రెల సంత సమీప ప్రభుత్వం స్థలంలో నిర్వహించేవారు. గత నాలుగేళ్ల క్రితం ఆర్‌అండ్‌బీ వసతిగృహం స్థలం అక్రమణకు గురవుతున్నట్లు తెలియడంతో ఆ స్థలం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయడంతో సంతకు స్థలం సరిపోక పశువుల క్రయవిక్రయాలు నిలిపివేశారు. మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురికాకుండా అధికారులు గుర్తించి సంతకు సరైన స్థలాన్ని కేటాయించాలని, సంతలో మౌలిక వసతులు కల్పించాలని ఆయా మండలాల రైతులు కోరుతున్నారు.

నీడ, నీరు ఏర్పాటు చేయాలి



సంత నుంచి గ్రామపంచాయతీకి ఆదాయం వస్తున్నా నిర్వాహకులు సౌకర్యాలపై పట్టించుకోవడం లేదు. ఎండాకాలం సంతలో మేకలు, గొర్రెలకు నీరు, నీడ సౌకర్యం కల్పించాలి, షెడ్లు నిర్మించి రైతులకు, మూగజీవాలకు తాగునీటి వసతి కల్పించాలి.

– జక్కల వెంకన్న, నార్కట్‌పల్లి

సంతలో ఇబ్బందులు పడుతున్నాం



నేను గొర్రెలను, మేకలను కొని అమ్ముతుంటా. నార్కట్‌పల్లి సంతలో కనీస వసతులు లేవు. సంతకు వచ్చే రైతుల దాహం తీర్చేందుకు నీటి సదుపాయం లేదు. నీడ సౌకర్యం లేకపోవడంతో ఎండలోనే సాయంత్రం వరకు ఉండాల్సి వస్తోంది, పోలీస్‌స్టేషన్ కోటర్స్ పహారి నీడనే సంత జరుగుతోంది. ఒక మేకకు నిర్వాహకులు రూ.100 వసూలు చేస్తున్నారు.

– అయిలయ్య, తిరుమలగిరి

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

- మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

కట్టంగూర్ : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 8నెలలు అవుతున్నా నేటికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఇవ్వకుండా ఆడబిడ్డలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం హయాంలో జరిగిన వివాహాల చెక్కులను ఇటీవల పంపిణీ చేశారని, తులం బంగారంతో పాటు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీకి నిధులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారినా పట్టించుకునేవారు కరువయ్యారన్నారు. పారిశుద్ధ్య లోపంతో ప్రజలు డెంగీ, మలేరియా, వైరల్ ఫీవర్‌తో బాధపడుతున్నా ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఆగస్టు లోపు పూర్తిగా రుణమాఫీ చేస్తానని చెప్పి నేటికి 35శాతం రైతులకే రుణమాఫీ చేసిందన్నారు. హైడ్రా పేరుతో డ్రామాలు ఆడుతూ రుణమాఫీ చేయకుండా రైతులను, ప్రజలను పక్కతొవపట్టించి కాలయాపన ధోరణిలో ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. రిజర్వేషన్ల సాకుతో స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. సమావేశంలో మాజీ జెడ్పీటీసీ తరాల బలరాములు, మాజీ వైస్‌ఎంపీపీ గడుసు కోటిరెడ్డి, మాజీ సర్పంచ్‌లు వడ్డె సైదిరెడ్డి, దాసరి సంజయ్, బోడ యాదగిరి, నాయకులు అంతటి శ్రీను, గణేష్, గుండాల శ్రీను తదితరులు ఉన్నారు.

భక్తిభావం కలిగి ఉండాలి



కంఠమహేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్

మునుగోడు : ప్రతిఒక్కరూ భక్తిభావం కలిగి ఉండాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మండలంలోని కిష్టాపురం గ్రామంలో గౌడ కులస్తులు శుక్రవారం కంఠమహేశ్వరస్వామి పండుగ నిర్వహించారు. ఈ వేడుకలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు జాజుల అంజయ్యగౌడ్, సురిగి నర్సింహాగౌడ్, మునుకుంట్ల మల్లయ్య, పరమేష, శంకరయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి సైనికుడిలా పనిచేయాలి



మునుగోడు : సమావేశంలో మాట్లాడుతున్న గంగిడి మనోహర్‌రెడ్డి

మునుగోడు : గ్రామాలలో బీజేపీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన ఆ పార్టీ సభ్యత్వ నమోదు సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 10ఏళ్ల కాలంగా బీజేపీ ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతిఒక్కరికి తెలియజేసి పార్టీలో చేర్పించాలని సూచించారు. సెప్టెంబర్ 5నుంచి సభ్యత్వాలు ప్రారంభించాలని బూత్ అధ్యక్షులకు సూచించారు. సమావేశంలో పార్టీ నియోజకవర్గ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు సోమ నర్సింహ, ఏరెడ్ల శ్రీనివాస్‌రెడ్డి, బొడిగె అశోక్ గౌడ్, సిలువేరు దుర్గయ్య, మాదగోని నరేందర్ గౌడ్, పెబ్బొజ్ల జానయ్య, రావుల యల్లప్ప, కంపె దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ సభ్యత్వాన్ని భారీగా నమోదు చేయాలి

మర్రిగూడ : మండలంలో బీజేపీ సభ్యత్వాలను భారీ సంఖ్యలో నమోదు చేయాలని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో పార్టీ కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సెప్టెంబర్ 5నుంచి 26వరకు ప్రతి బూత్‌లో 200మందిని సభ్యులుగా చేర్పాలన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పాత్లావత్ రాజేందర్‌నాయక్, ఎర్రెడ్ల శ్రీనివాస్‌రెడ్డి, యాస అమరేందర్‌రెడ్డి, దూడల భిక్షంగౌడ్, సోమ నరసింహగుప్తా, శంకర్‌నాయక్, నరసింహాచారి, కుక్కల వెంకటేష్, కిశోర్, అంబాల రమేష్, చెల్లం శంకర్, రమేష్, శంకర్, జగన్, నాగరాజు పాల్గొన్నారు.

చండూరు : మండలంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టాలని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన పార్టీ ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు పందుల సత్యంగౌడ్, ముదిగొండ ఆంజనేయులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎరెడ్ల శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు సోమ నరసింహ, జిల్లా కార్యదర్శి చిలువేరు దుర్గయ్య, జిల్లా అధికార ప్రతినిధి నకిరేకంటి లింగస్వామి, సింగిల్ విండో డైరెక్టర్ బోడ ఆంజనేయులు, జిల్లా నాయకులు సముద్రాల వెంకటేశ్వర్లు, యువ మోర్చా రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వాలు

- ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి ఝాన్సీ



మాట్లాడుతున్న ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి ఝాన్సీ

నల్లగొండ టూటౌన్ : పది సంవత్సరాలుగా ప్రాథమిక పాఠశాలల నుంచి విశ్వవిద్యాలయాల వరకు గత కేసీఆర్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తూ వస్తున్నాయని ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి చింతకాయల ఝాన్సీ అన్నారు. శుక్రవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం విద్యార్థులు, ఉద్యోగులు ముందుండి ఉద్యమాలు చేసి స్వరాష్ట్రం సాధించుకుంటే ఆశించిన ఫలితాలు దక్కలేదన్నారు. విద్యారంగ సమస్యలపై ఏబీవీపీ రాజీలేని పోరాటాలు చేస్తూ వస్తుందన్నారు. ఈనెల 31, సెప్టెంబర్ 1న నల్లగొండలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహిస్తున్నామని, వివిధ జిల్లాల నుంచి ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. పదిఏళ్లుగా లేక నిరుద్యోగులు పెరిగిపోయారని అన్నారు. సమావేశంలో ఏబీవీపీ నల్లగొండ విభాగ్ కన్వీనర్ సుర్వి మణికంఠ, జూపల్లి దీపిక, సంపత్, శివకృష్ణ ఉన్నారు.

ఘనంగా గ్రామ దేవతలకు బోనాలు



చిట్యాలలో బోనాలతో ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు, చిత్రంలో పోతరాజుల విన్యాసం



మర్రిగూడ : బోనాలతో వెళ్తున్న మహిళలు

చిట్యాల : పట్టణంతో పాటు మండలంలోని ఉరుమడ్ల, నేరడ గ్రామాలలో శుక్రవారం బోనాల పండుగను నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలతో ఊరేగింపుగా వెళ్లి గ్రామ శివారులోని గ్రామదేవతలకు నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఉరుమడ్లలో కాటమయ్య, పెద్దమ్మతల్లి బోనాల పండుగలో డెయిరీ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు కంచర్ల కృష్ణారెడ్డి వేర్వేరుగా పాల్గొని పూజలు చేశారు. కార్యక్రమాలలో మాజీ ఎంపీటీసీలు పెద్దబోయిన సత్తయ్య యాదవ్, పోలగోని స్వామి, మాజీ సర్పంచ్ సుంకరి యాదగిరిగౌడ్, కోనేటి యాదగిరి, చెరుకు సైదులు, పల్లపు బుద్ధుడు తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : శ్రావణమాసం చివరి శుక్రవారం సందర్భంగా మండలంలోని రాంరెడ్డిపల్లి గ్రామంలో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలతో ఊరేగింపు నిర్వహించి గ్రామ దేవతలకు నైవేద్యం సమర్పించి తమ మొక్కులను చెల్లించుకున్నారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

బీజేపీ పట్టణ అధ్యక్ష పదవికి నాగిరెడ్డి రాజీనామా

నల్లగొండ టూటౌన్ : నల్లగొండ పట్టణ బీజేపీ అధ్యక్ష పదవికి కంకణాల నాగిరెడ్డి శుక్రవారం రాజీనామా చేశారు. ఈ మేరకు ఆయన పార్టీ జిల్లా అధ్యక్షుడికి రాసిన తన రాజీనామా లేఖను విడుదల చేశారు. పార్టీలో పలువురు నాయకులు వ్యవహరిస్తున్న తీరు నచ్చకనే రాజీనామా చేయాల్సివచ్చిందని తెలిపారు.

కలెక్టరేట్ ధర్నాకు తరలిరావాలి



సమావేశంలో మాట్లాడుతున్న నెల్లికంటి సత్యం

మునుగోడు : పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలకు వ్యతిరేకంగా సెప్టెంబర్ 2న కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ధర్నాకు పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో కొనసాగుతున్న బీజేపీ ప్రభుత్వానికి ఇటీవల జరిగిన ఎన్నికల్లో ప్రజా ఆదరణ తగ్గినా గతం మాదిరి పరిపాలననే కొనసాగిస్తుందని ఆరోపించారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న మోదీ ప్రభుత్వనికి తగిన బుద్ధి చెప్పేందుకు ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండాలన్నారు. సమావేశంలో పార్టీ నియోజకవర్గ నాయకులు ఎస్.సతీష్, బొల్గూరి నర్సింహ, గుర్జ రామచంద్రం, ఆర్.అంజయ్యాచారి, చాపల శ్రీను, శేఖర్, భిక్షంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతమహోత్సవం



రామగిరి(నల్లగొండ) : ప్రత్యేక అలంకరణలో సంతోషిమాత అమ్మవారు



రామగిరి(నల్లగొండ) : బీట్ మార్కెట్ రామకోటి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

రామగిరి(నల్లగొండ) : శ్రావణమాసం చివరి శుక్రవారం సందర్భంగా పట్టణంలోని పలు ఆలయాలలో భక్తులు భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు. మరికొందరు తమ ఇళ్లల్లో అమ్మవారి ప్రతిమను తయారు చేసి పట్టువస్త్రాలు, నగలతో అలంకరించి వ్రతాలు చేశారు. పట్టణంలోని పాత బస్తీ సంతోషిమాత ఆలయంలో అమ్మవారికి అభిషేకం, వడిబియ్యం, ఉద్యాపనలు, మహిళా భక్తులు సామూహికంగా కుంకుమార్చనలు, వరలక్ష్మీ వ్రత పూజలు నిర్వహించారు.

రామకోటి ఆలయంలో..

నల్లగొండ పట్టణంలోని బీట్ మార్కెట్ రామకోటి దేవాలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా సామూహిక కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. పూజల్లో పాల్గొన్న భక్తులకు డ్రా తీసి విజేతలకు అమ్మవారికి అలంకరించిన చీరలను బహూకరించారు.

మిర్యాలగూడ రోడ్డులో..



మిర్యాలగూడ రోడ్డులోని ఓ ఇంట్లో వరలక్ష్మీ పూజలు చేస్తున్న భక్తులు

పట్టణంలోని మిర్యాలగూడ రోడ్డులో స్థానికులు వరలక్ష్మీ వ్రతాలను జరుపుకున్నారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వాయినాలు సమర్పించారు. కార్యక్రమంలో నిర్మలమ్మ, వాణి, అనురాధ, సుజాత,లక్ష్మి, రజిత,రచన, భార్గవి, వెంకటరమణాగౌడ్, తేలుకుంట్ల శ్రీనివాసులు, అలంపల్లి శేఖర్ పాల్గొన్నారు.

నకిరేకల్ : శ్రావణమాసం చివరి శుక్రవారం సందర్భంగా పట్టణంలోని వాసవీనగర్‌లో ప్రముఖ గాయని గండేపల్లి సుమలత నివాసంలో శ్రీవరలక్ష్మి వ్రతమహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మహిళలు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.



నకిరేకల్ : వరలక్ష్మీ పూజలో పాల్గొన్న మహిళలు



రామగిరి(నల్లగొండ) : సంతోషిమాత ఆలయంలో వ్రతాలు చేస్తున్న భక్తులు

అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ అమలు



తిప్పర్తి : రైతువేదికలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్‌కుమార్

తిప్పర్తి : అర్హులైన ప్రతి రైతుకు రూ.2లక్షల రుణమాఫీ అవుతుందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఆయన రుణమాఫీ కాని రైతుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా లక్షా 73వేల మంది రైతుల ఖాతాలలో రూ.1433కోట్ల నగదు జమ చేసినట్లు తెలిపారు. వివిధ కారణాలతో రుణమాఫీ కాని రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు. బ్యాంకులో అకౌంట్ నంబర్‌కు ఆధార్‌లింక్ కాకున్నా, ఒకే ఆధార్ నంబర్ రెండు అకౌంట్‌లకు ఉన్నా, అకౌంట్‌లో పేరు తప్పు ఉన్నా రుణమాఫీ వర్తించడంలేదని, వాటిని బ్యాంకులలో సరిచేసుకోవాలన్నారు. రేషన్ కార్డులు లేని వారికి కుటుంబ సభ్యుల వివరాలను వ్యవసాయ శాఖ అధికారులు సేకరించి ప్రభుత్వానికి నివేదిక పంపించనున్నట్లు తెలిపారు. అర్హులైన వారందరికీ ప్రభుత్వం ప్రణాళిక ప్రకారం రుణమాఫీ విడుదల చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఏఓ సన్నిరాజు, ఏఈఓ సంతోషి, రైతులు పాల్గొన్నారు.

పకడ్బందీగా రైతుల వివరాల సేకరణ

చిట్యాల : రేషన్‌కార్డులు లేకపోవడంతో రుణాల మాఫీ కాని రైతుల వివరాలను గ్రామస్థాయిలో పకడ్బందీగా కుటుంబ నిర్ధారణ చేసి రుణమాఫీ యాప్‌లో అప్‌లోడ్ చేస్తున్నామని జిల్లా వ్యవసాయాధికారి శ్రావణ్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని సుంకెనపల్లి గ్రామంలో రైతుల వివరాల సేకరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అర్హులైన రైతులందరికీ రైతు రుణమాఫీ జరుగుతుందన్నారు. జిల్లాలోని ప్రతి రైతు వివరాలను గ్రామాల వారీగా సేకరిస్తున్నట్లు ఆయన తెలిపారు. తదనంతరం ప్రభుత్వ ఆదేశాలకునుగుణంగా రైతుల రుణాల మాఫీ కార్యక్రమాన్ని కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి పగిడిమర్రి రవిబాబు, ఏఈఓలు వీణకుమారి, కృష్ణకుమారి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

చెరుకు సుధాకర్ జన్మదినం



జన్మదిన వేడుకల్లో పాల్గొన్న సుధాకర్ తదితరులు

నకిరేకల్ : పట్టణంలో తెలంగాణ ఉద్యమకారుడు డాక్టర్ చెరుకు సుధాకర్ జన్మదిన వేడుకలను గీత సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్ కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో గీత సంఘం అధ్యక్షుడు కొండ జానయ్యగౌడ్, నాయకులు భూపతి వెంకటనారాయణ, కొండ యాదగిరి, చౌగోని వెంకన్న, కొండ శ్రీను, సమ్మెట నవీన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.